# ఎదురు దెబ్బ

- ఎం.జీ. ప్రసూన

"అమ్మాయ్ శారదా. ఇలా రా తల్లీ!" హాల్లో నుంచే కోడలిని ఆప్యాయంగా పిలిచింది కాంతమ్మ.

వంటగది సర్దుతున్న శారద వీనులకు సోకిం దా పిలుపు. 'కలా, నిజమా' అనుకుం దో క్షణం. పెళ్ళయి కాపురానికి వచ్చిన ఈ ఆరు నెలల్లోనూ 'ఒసేవ్', 'ఏమేవ్' అని తప్ప పేరుతో పిలువని అత్తగారు తనను పనిమనిషి కన్నా హీనంగా ట్రీట్ చేస్తున్న అత్తగారు-అంత ఆప్యాయంగా, ఆదరంగా పిలుస్తున్నా రంటే నమ్మలేకపోతోంది ఆమె మనస్సు.

"శారదా!" మళ్ళీ పిలిచింది కాంతమ్మ.

"వస్తున్నా అత్తయ్యా" హాల్లోకి వచ్చింది శారద.

"ఇదుగో. మీ నాన్నగారు ఉత్తరం రాశారు. పండక్కు ముందుగానే నిన్ను పంపమని మరీ మరీ రాశారు. మావాడు ఆఫీసు నుంచి రాగానే చెప్తాను. రేపే ప్రయాణమవుదువు గాని. పండగ నాటికి వాడు వస్తాడులే," ప్రేమగా చెప్పింది కాంతమ్మ.

'అత్తగారికి అకస్మాత్తుగా తన పట్ల ప్రేమాభిమానాలు పొంగి పొర్లడానికి కారణం ఏమిటో?' అనుకొంది శారద. ఆలోచిస్తూ అలానే అత్తగారి ఎదుట నిలబడింది.

"అన్నట్టు పండక్కు కొత్త బట్టలతోనే సరిపెడతా రేమో మీ నాన్న. అలా చేయడానికి వీల్లేదు. పది వేలు కాషో, స్కూటరో ఏదో ఒకటి అడిగామని చెప్పు మీ నాన్నకు. ఏదో ఒకటి తీసుకురానిదే ఇంట్లో అడుగు పెట్టనివ్వను. జాగ్రత్త!" తర్జనితో బెదిరిస్తూ అసలు విషయం బయటపెట్టింది కాంతమ్మ.

'అత్తగారి సహజ రూపం బయటపడిం' దనుకొంది శారద.

"క్షమించండి అత్తయ్యా మా నాన్నగారికి అంత స్తోమత లేదు. మీరు కోరినట్లే నే నిక ఈ ఇంటికి రావడంలేదు. మీ అబ్బాయిగారికి ప్రమోషన్ ఇచ్చి విజయవాడ ట్రాన్స్ఫర్ చేశారు. ఈ నెలాఖరుకు నాకూ అక్కడే ఉద్యోగం వస్తుంది. పండగ వెళ్ళాక అక్కడే కాపురం పెట్టా లనుకుంటున్నాం. నేను తెచ్చిన కట్నం, వస్తుసామగ్రితో పాటు మీ అబ్బాయిగారికి రావలసిన భాగం కూడా సిద్ధం చేయండి. ఎలా చెప్పాలా, ఎలా అడగాలా అనుకున్నాను. మీరే పుణ్యం కట్టుకున్నారు." నింపాదిగా చెప్పి తన గదిలోకి వెళ్ళింది శారద.

అవా క్కయింది కాంతమ్మ. ★


**STUDY AT HOME IN SPARE TIME**

**To Pass PUC/B.A./B.Com./M.A./M.Com.**

**From Recognised Universities**

**KARNATAK 2nd PUC:** Direct after SSLC without 1st PUC. Can join any degree college on passing. Minimum age 21 years on 31.3.89. Only 6 papers. Easy to pass.

**KARNATAK B.A./B.Com:** 3 year course after PUC. Can offer Additional English instead of regional language.

**MADRAS/MYSORE B.A./B.Com:** No educational qualification required if above 21 years. Exam. centres all over the country.

**KARNATAK M.A:** English, Kannada, Economics, History, Pol. Science, Sociology: B.A./B.Com/B.Sc. passed eligible without subject/marks restriction. Paper-wise exemption.

**KARNATAK M.Com:** B.Com. passed eligible.

**VENKATESHWARA M.A:** English, Economics, History, Pol. Science, Sociology and Public Administration: Any graduate in Arts, Commerce, Science, Law, Engg., Medicine etc. eligible. Good results.

**VENKATESHWARA M.Com:** B.Com/M.A./M.Sc. passed eligible.

**MYSORE M.A:** No educational qualification required if above 25 years. Exam. Centres all over the country.

★ Elaborate lessons ★ University Guidance
★ 27 years experience ★ Over 5000 students

For 100-page Prospectus remit Rs. 5/- by M.O./D.D. to:

**MANGALORE CORRESPONDENCE COLLEGE**

- 9, Kumaracot Layout, Madhavnagar, BANGALORE-560 001.
- 3-6-690/1, Himayat Nagar, 9th Cross Corner, HYDERABAD-500 029.
- 514, Balaji Colony, TIRUPATI-517 501.